## ఘనంగా మంత్రి పొన్నం
# జన్మదిన వేడుకలు



02

ప్రజాజ్యోతి
శనివారం 09 మే 2026
10 పేజీలు



కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# బెల్ట్ తీసేదేవరు...?

- వైన్ షాపుల్లో అదనపు రేట్లకు మద్యం విక్రయాలు
- గ్రామ గ్రామాన వెల్లివిరుస్తున్న బెల్ట్ షాపులు...
- కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు!
- ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయా?





మండలంలో ఏరులై పారుతున్న మద్యం వ్యాపారం పట్టని ఎక్సైజ్ పోలీస్ అధికారులు,ఎమ్మార్పీ రేట్లపై ఒక్కో క్వార్టర్ పై 20 రూపాయలు ఒక్కో బీరుపై ఎమ్మార్పీ రేటు కంటే 10రూపాయలు,అదనపుర్రేట్లతో అమ్మకాలు,మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు నేరుగా ఆటోలలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా అదనపు రేట్ల విషయము, వైన్ షాప్ ల నుండి బెల్ట్ షాప్ ల వద్దకు ఆటోలో తరలిస్తున్న విషయం ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని ఎక్సైజ్ అధికారులు దాటవేస్తునారు.ప్రభుత్వం అండదండలతో ఎక్సైజ్ పోలీస్ అధికారులు మద్యం షాపుల పై బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు పలు విధాలుగా చెప్పకుంటున్నారు. ప్రభుత్వంకు మద్యం విక్రయాలతో వస్తున్న ఆదాయం ఉండడం వల్లనే ఎక్సైజ్, పోలీస్ అధికారులు పలువురు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.వైన్ షాపుల వద్ద అదనపు రేట్ల అమ్మకంపై, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్న విషయంపై వైన్ షాప్ యాజమాన్యాలను అడిగిన వారిపై దాడులకు పాల్పడుతున్న వైన్ షాప్ యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మద్యం షాపులలో విక్రయించాలని, ఎమ్మార్పీ ధరల పట్టిక వైన్ షాపుల్లో ఏర్పాటు చేయాలని, అదనపు రేట్ల అమ్మకంపై ఫిర్యాదు చేస్తే సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో జీరో మద్యం దందా కొన సాగుతున్నట్లు జిల్లా వ్యప్తంగా వస్తున్న వదంతులను జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో మద్యం షాపుల్లో తనిఖీలు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్ల కంటే అదనపు రేట్లకు అమ్మిన షాపులపై మరియు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు

## జన గణన పై అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్.



03

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలి
- జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

05



## కరీంనగర్ ఘటనపై బీజేపీ వైఖరిని ప్రజలు గమనించాలి

• **బొంపెల్లి సురేందర్ రావు**

**ముస్తాబాద్, మే 8 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలపై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , మాజీ మంత్రి గంగుల కమలాకర్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఘటన అని అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై బండి సంజయ్ చేసిన వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రెస్‌మీట్ నిర్వహిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కానీ దాడులకు, బెదిరింపులకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం 14 సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో సాగినా ఒక్క చిన్న అశాంతి ఘటన కూడా చోటుచేసుకోలేదని గుర్తు చేశారు. ప్రజల కోసం, తెలంగాణ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడిన బీఆర్ఎస్ పార్టీపై ఇప్పుడు దాడులతో భయపెట్టాలని ప్రయత్నించడం సరికాదన్నారు. దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్న వారు శాంతి, ప్రేమ, ధర్మం గురించి ఆలోచించాలని, ఏ మతం కూడా హింసను ప్రోత్సహించదని అన్నారు. బీజేపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, దాడులతో బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు, హమాలీలకు చల్ల ప్యాకెట్ల పంపిణీ

**ముస్తాబాద్, మే 8 ( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు మరియు హమాలీ సంఘ సభ్యులకు చల్ల ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని రైతులు, హమాలీలు ఇబ్బందులు పడకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ, వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వేగవంతంగా వడ్ల కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. అలాగే రైస్ మిల్లర్ యజమానులతో కూడా మాట్లాడి, ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో త్వరితగతిన వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హమాలీలు, రైతులకు ఇబ్బందులు లేకుండా లారీలను కొనుగోలు కేంద్రాలకు వెంటనే పంపించి వడ్లను దింపుకునేలా సహకరించాలని ఆయన కోరారు. రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.



# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో,మే 8( ప్రజాజ్యోతి )**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. అన్నదానం, రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, మజ్జిగ పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద జిల్లా ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రజా సేవలో ముందుంటున్నారని కొనియాడారు. బీసీ బిల్లు అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ఆయన పనితనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**టీమ్ పొన్నం ఆధ్వర్యంలో రక్తధాన శిబిరం**

టీమ్ పొన్నం ఆధ్వర్యంలో రామ్‌నగర్ గ్రీన్‌హౌస్‌లో రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంప్ నిర్వహించగా, ప్రభుత్వ ఆసుపత్రి మరియు మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఫుడ్ ట్రక్ ద్వారా అన్నదానం చేపట్టారు.

**మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో....**

నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగత్‌నగర్ హరిహర క్షేత్రం ఆలయంలో యాగండ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు మజ్జిగ పంపిణీ చేశారు.

నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్ఖానాగడ్డ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. INTUC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం ఆధ్వర్యంలో రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ వన్ డిపో వద్ద ప్రయాణికులు, ఆర్టీసీ కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో....**

జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్లు పంపిణీ చేయగా, కాంగ్రెస్ నేత రుద్రాక్ష కృష్ణ ఆధ్వర్యంలో గోదాంగా□డలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పూల చాదర్ సమర్పించారు. నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మదీనా కాంప్లెక్స్ లేబర్ అడ్డ వద్ద కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో......**

నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద మీల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా అన్నదానం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్, ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో భగత్‌నగర్ అయ్యప్ప ఆలయంలో హనుమాన్ మాలదారులకు అన్నదానం చేపట్టారు.

ఎస్ఆర్ఆర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ చక్రధర్, జక్కుల మల్లేశం ఆధ్వర్యంలో వాకర్లతో కలిసి కేక్ కట్ చేసి రాగి జావ పంపిణీ చేశారు. అలాగే సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య ఆధ్వర్యంలో కట్టరాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు.జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఊట్కూరు నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్రరాజశేఖర్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.










## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్, మే 8 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో పెప్పర్ స్ప్రేలకు భయపడకుండా పోరాడి, ప్రత్యేక తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించి, తల్లి సోనియా గాంధీని ఒప్పించి మెప్పించిన నాయకుడు, ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తూ బీసీ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గౌరవ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీ సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న సేవలు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఇంకా ఎన్నో సేవలు అందిస్తూ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయన నాయకత్వం రాష్ట్ర సమాజానికి మరింత బలాన్నిస్తూ ప్రజాసేవలో కొత్త దిశా నిర్దేశం చేయాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్, తాళ్ల విజయరెడ్డి, కేకే యువసేన అధ్యక్షులు అరుట్ల మహేష్, ఆగుళ్ల రాజేశం, రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, శీల ప్రశాంత్, బాల్సన్ శ్రీనివాస్, యారటి కర్ణాకర్, గూడూరు చాకలి బాబు, దొనకుల కొండయ్య, గాంతరాజు, గోపాలపల్లి గురుబాబు, గన్నేవాని పల్లె మాజీ సర్పంచ్ మల్లేష్, బండారి సాయి, చెవుల నరేష్, మోర్రాయి పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# జన గణన పై అవగాహన ర్యాలీ.

- **ర్యాలీని ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్.**

**కరీంనగర్ కార్పొరేషన్, మే 8( ప్రజాజ్యోతి )**







దేశ ప్రగతికి పునాది అయిన జన గణన పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పచ్చజెండాను ఊపీ మారథన్ 2 వాక్ ను ప్రారంభించారు. నగరపాలక సంస్థ ఉద్యోగులు, మెప్మ సిబ్బంది, వాకర్లు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి నగరపాలక సంస్థ నుండి అంబేడ్కర్ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... జనాభా లెక్కింపు దేశ భవిష్యత్తును, అభివృద్ధి ప్రణాళికలను నిర్ణయించే ఒక అత్యంత కీలకమైన ప్రక్రియ అన్నారు. గతంలో 2011లో జనాభా గణన జరిగిందని, అప్పటి నుండి దేశంలో అనేక మార్పులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల ప్రస్తుత అవసరాలను గుర్తించి, దానికి అనుగుణంగా విద్యా, ఉపాధి మరియు మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేయించుకోవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, వాస్తవాలను తెలియజేయడం ద్వారా ప్రభుత్వం సరైన సంక్షేమ పథకాలను రూపొందించడానికి వీలవుతుందని తెలిపారు. స్వీయ గణన ప్రక్రియ చేస్కోవడంతో పాటు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు "ప్రతి ఇంటి సమాచారం దేశ ప్రగతికి పునాది" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. నగర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, జనాభా గణన ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు..ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 2011 తర్వత ప్రభుత్వం జన గణన ప్రక్రియను మల్లీ అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన స్వీయ గణన ద్వారా మీ యొక్క వివరాలను సొంతంగా నమోదు చేస్కోవాలని పిలుపు నిచ్చారు. మే 11 నుండి జనాభా లెక్కింపు ప్రారంభం అవుతుందని ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు మీ ఇంటింటికి వచ్చి జనాభా లెక్కల వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉండి జన గణన లో ఖచ్చితమైన వివరాలను అందించి సహాకరించాలని కోరారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలంటే జన గణన చాలా ప్రధానమైందని తెలిపారు. జన గణన సమాచారం ఆధారంగా ప్రభుత్వాల పథకాల అమలు ఉంటుందని మీరు అందించే ఖచ్చితమైన సమాచారమే చాలా ముఖ్యమని తెలిపారు. జనాభా లెక్కింపు ప్రక్రియ పై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో జన గణన ప్రక్రియలో డివిజన్ల ప్రకారం 666 హౌజ్ లిస్ట్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు కూడ నియమించుకొని జనాభా లెక్కింపు పై ప్రత్యేక శిక్షణ కూడ ఇచ్చామని తెలిపారు. ప్రతి పౌరుడు జనాభా లెక్కింపు లో మీ యొక్క వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని విజయంవం చేసి దేశ ప్రగతికి సహాకరించాలని పిలుపు నిచ్చారు. సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడానికి జనాభా లెక్కింపు చాలా ప్రధానమైందని తెలిపారు. జనాభా లెక్కింపు వివరాల ఆధారంగానే ప్రభుత్వాలు పని చేస్తాయని తెలిపారు. జనాభా లెక్కింపు ప్రక్రియలో ప్రభుత్వం సొంతంగా మీ యొక్క వివరాలను నమోదు చేస్కునే అవకాశం కల్పించిందని దాన్నిపూర్తిస్థాయిలోవినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జనాభా లెక్కింపు లో ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు మీ వద్దకు వచ్చినప్పుడు వారికి సహాకరించి మీ యొక్క ఖచ్చితమైన వివరాలను అందించాలన్నారు. దేశ భవిష్యత్తు ప్రగతి జనాభా లెక్కింపు ప్రక్రియలో మీరు అందించే వివరాల పై ఆధారపడి ఉందని... ప్రతి పౌరుడు జన గణన కు సహాకరించి సరైన సమాచారం ప్రభుత్వాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, క్రీడా కారులు, వాకర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండించిన వేములవాడ పట్టణ శాఖ

**వేములవాడ,మే,8:ప్రజాజ్యోతి.**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ , కాంగ్రెస్ గుండాల దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. బీజేపీ గుండాలారా ఖబర్ధార్ అంటూ నినాదాలు చేశారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో మిట్ట మధ్యాహ్నం పూట అందరూ చూస్తున్న వేళ ఎమ్మెల్యే పాడి కౌశిక్ పై బీజేపీ గుండాలు చంపే ప్రయత్నం చేసారని , కాంగ్రెస్ బీజేపీ కలిసి బీఆర్ఎస్ పార్టీ నేతలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు కాంగ్రెస్ పాలన లో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపిం చారు. కరీంనగర్ పట్టణ నడిఒడ్డున గన్‌తో దొంగతనాలు జరుగుతున్న, అక్కడి కేంద్ర మంత్రి ,ఎంపి బండి సంజయ్ పట్టించుకున్న పాపానపోలేదన్నారు.. ఎమ్మెల్యే స్థాయి నాయకులకే రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిపై రాజకీయ చర్చలు జరగాలి గానీ భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనం, ప్రభుత్వ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఏస్ నాయకురాలు పావని గౌడ్ పై దాడి చేసేందుకు ప్రయత్నించినా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ విద్యార్థులకు సన్మానం...

- **మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య...**

**కోనరావుపేట, మే.08(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం సుద్దాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు సుంకరి హారిక, 539 మానుక అక్షయ, 527 కచ్చకాయల సాత్విక,473 మార్కులు సాధించడంతో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు పట్టుదలతో చదవాలని మన గ్రామానికి మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు మరియు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో .మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు,వార్డు సభ్యులు బుర్ర రమేష్, ఎర్రవెల్లి విజయ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి సంజీవ్, కాయితీ కరుణాకర్, కొప్పుల బుచ్చి రాములు ,నీరటి సురేష్, లు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**చొప్పదండి, మే 8 (ప్రజాజ్యోతి):**




చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో 15 రోజులపాటు విద్యార్థులందరికీ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. కుట్టు పని, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు, శాస్త్రీయ నృత్యం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 6,9 తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, వీరికి అల్పాహారం కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు తల్లిదండ్రుల అనుమతి పత్రం తీసుకురావాలని, మండల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## సంఘం సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చొప్పదండి, మే 8 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి సింగిల్ విండో సభ్యుడైన స్థానికుడు ఇరుగురాల దుర్గరాజు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. కాగా శుక్రవారం దుర్గరాజు కుటుంబ సభ్యులకు సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి సంఘం తరఫున రు. 15,000ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఆనంద రెడ్డి, రాజిరెడ్డి, సంఘం కార్యదర్శి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పురుగు మందులు మోతాదు మించితే వాతావరణ కాలుష్యం

**చొప్పదండి ,మే 8 ( ప్రజా జ్యోతి):**

రైతులు పురుగుమందులు మోతాదుకు మించి పిచికారి చేస్తే నీరు ,నేల, గాలి కాలుష్యం జరిగి ఇతర జీవరాసులపై దుష్ప్రభావం ఏర్పడుతుంద ని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త స్వాతి అన్నారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్ర మంలో భాగంగా ఆమె రైతులకు పలు సూచనలు అందించారు. మిత్ర పురుగులు నశించి పంట ఉత్పత్తులలో రసాయనాల అవశేషాలు ఉండడం వల్ల మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. రైతులు రసాయన మందులను జాగ్రత్తగా సిఫారసు మేరకు వాడుకోవాలని సూచించారు. చొప్పదండి డివిజన్ ఏడిఏ ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు పంట తెగుళ్ళ యాజమాన్యంపై వివరించారు. జీవ ఎరువులైన రైజోబియం, పిఎస్బి, ట్రైకోడెర్మా వాడకం గురించి, పచ్చి రొట్టె ఎరువుల పెంపకం గురించి తెలియజేశారు. రైతు నమోదు మే 31 తారీకు లోపు చేసుకోవాలని, చేసుకున్న రైతులకు మాత్రమే సబ్సిడీ పథకాలు అందు తాయని చెప్పారు. ఉద్యాన వన అధికారి రోహిత్ ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మమత, రైతులు పాల్గొన్నారు.

## కుమ్మరి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జాతీయ ఎస్ సి మోర్చా కార్యదర్శి.

**వేములవాడ,మే, 8:ప్రజా-జ్యోతి.**




SC మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ బిజెపి నాయకులు కుమ్మరి శంకర్ ఇటీవల వేములవాడ లో కౌన్సిలర్ గా ఘన విజయం సాధించినందుకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జాతీయ SC మోర్చా కార్యదర్శి S కుమారన్

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ఉదార సహాయం చేసిన జె. రామ్‌దాస్ కి కృతజ్ఞతలు

**ముస్తాబాద్, మే 8 ( ప్రజా జ్యోతి ):**

శుక్రవారం రోజున అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు రూ.16 వేల విలువ గల బ్లూ స్టార్ రిఫ్రిజిరేటర్‌ను 17వ బెటాలియన్ డీఎస్పీ అసిస్టెం ట్ కమాండెంట్ శ్రీ జె. రామ్‌దాస్ అందజేయడం జరిగింది. సమాజ సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండి సహకారం అంది స్తున్నరామ్‌దాస్ సేవాభావంఅభినందనీయం. ఈరిఫ్రిజిరేటర్‌ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు జె. రామ్‌దాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, మే 8: (ప్రజా జ్యోతి)**



జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించా రు. శుక్రవారం కల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, కల్వశ్రీరాంపూర్, ఓదెల మండలంలోని పొత్కపల్లి, ఓదెల, సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రా మంలోని జై హనుమాన్, సాంబశివ రైస్ మిల్లులు, పూసాల గ్రామంలోని కనకమహాలక్ష్మి రైస్ మిల్, సు గ్లంపల్లి గ్రామంలోని లక్ష్మీ భవాని రైస్ మిల్లులను పరి శీలించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టా ర్పాలిన్ కవర్లు, రవాణా వాహనాలు ఎల్లప్పుడూ అం దుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేసి ఆలస్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని ఆదేశించారు. రైతుల ధాన్యంపై ఎలాంటి కోతలు విధించకుండా స్వీకరించాలని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన చెల్లిం పులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ య్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# దుద్దెనపల్లిలో పశు వైద్య శిబిరం మరియు దూడల ప్రదర్శన

**సైదాపూర్, మే 08:(ప్రజా జ్యోతి)**

సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో శుక్రవారం రోజున పశు వైద్య మరియు పశు సం వర్ధక శాఖ ఆధ్వర్యంలో భారీ పశు వైద్య శిబిరం, దూడల ప్రదర్శన మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ రా జశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాడి రైతులకు అవసరమైన వివిధ సేవలను అందించారు. గ్రామంలోని పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించి, వాటి పోషణపై రైతులకు అవగాహన కల్పించా రు. పశువుల ఆరోగ్యం కోసం లవణ మిశ్రమం మరియు పశుగ్రాసం కొరత లేకుండా ఉండేందుకు గడ్డి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యులు డాక్టర్ Ch. విజేందర్ రావు,డాక్టర్ G. భాగ్యలక్ష్మి మాట్లా డుతూ. పెరుగుతున్న ఎండల దృష్ట్యా పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. * పశువులకు సరిపడా తాగునీరు అందుబాటులో ఉంచాలని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పశువులను బయట తిప్పకూడదని తెలిపారు. నత్రజని సంబంధిత ఆహారం మరియు లవణ మిశ్రమాన్ని అందించడం ద్వారా పశువుల



ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది.మహేష్, శైలజ, సమ్మి రెడ్డి, గోపాల మిత్రల సూపర్వైసర్ రామ్ రెడ్డి, గోపాల మిత్రలు తాళ్లపల్లి శ్రీనివాస్, మొగిలి, గొర్రె శ్రీనివాస్, శరత్ మరియు గ్రామ రైతులు, పాడి పరిశ్రమ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ

**వేములవాడ,మే,8:ప్రజాజ్యోతి.**

వేములవాడపట్టణం లో శుక్ర వారం రోజున మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో దాతలసహకారంతోనిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు వాటర్ బాటిల్స్ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరి గిందని నేటిఅన్నదాతల గా గోపు వెంకటేష్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గోపు బాలరాజు భాగ్య దంపతు లు కీ.శే.శ్రీమతి గున్నాల లక్ష్మి వర్ధంతి సంద ర్భంగా వీరి కుమారుడు కోడలు గారైన గున్నాల రాములు పద్మ దంపతులు కీ.శే. ముత్యం శంకరయ్య గారి వర్ధంతి సంద ర్భంగా ముత్యం రాములు గౌడ్ భవాని దంపతులఈరోజు అన్నదానం చేశారు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తు లకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు ప్రతాప నటరాజు పొలాస రాజేందర్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు




## సీతాలమ్మ మదేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన రసమయి

**ఇల్లంతకుంట మే 8(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈ రోజు సీతాలమ్మ మదేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమం లో భాగంగా మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ దర్శనం చేసుకున్నారు... అనంతరం రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించినారు.. ఈ కార్యక్ర మంలో ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి.ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గౌడుగు తిరుపతి, లక్ష్మా రెడ్డి.మాజీ వార్డు సభ్యులు చేరాల ప్రభాకర్, మామిడి తిరుపతి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చలువాల సతీష్, రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి రవీందర్, అంతగిరి భాస్కర్, అలవాల రాజేశం, సలీం,దుర్శెట్టి బాలయ్య, సిరికొండ రాజు, అంతగిరి శ్రీనివాస్ దురిశెట్టి లింగయ్య, సిరికొండ పరశురాం, సిరికొండ దేవయ్య, అంతగిరి హరికృష్ణ, శశిధర్, రజక సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచాలి**
- **రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలి**
- **జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 08 ప్రజా జ్యోతి;**

జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం, ఓదెల మండలంలోని పోత్కపల్లి, ఓదెల మండల కేంద్రం, సుల్తానాబాద్ మండలంలోని రేగడి మధికుంట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అలాగే సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని జై హనుమాన్ రైస్ మిల్, సాంబశివ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కనకమహాలక్ష్మి రైస్ మిల్, సుగ్లంపల్లి గ్రామంలోని లక్ష్మీ భవాని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేసి ఆలస్యం లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం స్వీకరించాలని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేపాక గ్రామంలో పెద కుటుంబం ఆడబిడ్డ వివాహానికి పది వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

**ఇల్లంతాకుంట మే 8(ప్రజజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రేపాక గ్రామంలో పెద కుటుంబ క్రీ॥ శే ॥ ఎట్లా.భిక్షపతి స్వరూపా గారి కూతురు అఖిల ప్రదీప్ పెండ్లికి టేక్ మంచాలు పది వేల రూపాయల వస్తువులను బీ టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం. తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా బేంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకకు ఎల్లపుడు కళ్యాణ కానుకలు , సహాయాలు అందిస్తూ నేవుంటామన్నారు. గ్రామాలలో సేవా ప్రతినిధులు ,యువకులు సమాచరమందించాలన్నారు, ఈ పుణ్య శుభా సహాయ సేవా కార్యక్రమాల్లో పలుగొన్నా ఫౌండేషన్ సేవప్రతినిధులు బొల్లం.రాంసాగర్ , బిళ్ళ. సతీష్ , గజ్జల.శ్రీనివాస్ దారం.కిషన్ రెడ్డి , దూది.శ్రీనివాస్ ఎట్లా.శ్రీనివాస్ ఎట్లా. మహేశ్ రాజేందర్ మహేందర్ తదితరులు నూతన వదువును ఆశీర్వదించారు.

## రాష్ట్ర మంత్రిపొన్నాంప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు.

**వేములవాడ,మే,8:ప్రజాజ్యోతి.**

వేములవాడపట్టణంలోనితిప్పాపూర్ బస్సు స్టాండ్ ఏరియాలో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బీసీ రవా ణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు ను ఘనంగా కేక్ కట్ చేసి సంబ రాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూరాకేష్ నాయకులు కూరగాయల కొము రయ్య, చిలుక రమేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్,తోట రాజు కాంగ్రెస్ నాయకులు ఎర్రం రాజుకనకయ్య ముప్పిడి శ్రీధర్ పులి రాంబాబు పీర్ మహామ్మద్ వలీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు



## రైతులపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కక్ష ఎందుకు

- **తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలులో జాప్యం, తరుగు పేరుతో దోపిడీ గురవుతున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టుంది**
- **చొప్పదండి మండలం ఆర్నకొండ జాతీయ రహదారిపై ప్రభుత్వ వైఖరి పై రైతుల ధర్నా, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ,బిఆర్ఎస్ నాయకులు**

**చొప్పదండి, మే 8(ప్రజా జ్యోతి):**

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తరుగు పేరుతో దోపిడీకి నిరసనగా రైతులు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ఎక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండలో శుక్రవారం ధాన్యం కొనుగోలు అలసత్వంపై రైతులు చేపట్టిన ధర్నా, నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు సెంటర్లు ప్రారంభమై 20 రోజులు కావస్తున్న కొనుగోలు సక్రమంగా లేవని మండిపడ్డారు.ఒకవేళ కొనుగోలు చేసిన తప్ప, తాలు పేరుతో క్వింటాల్కు 7 నుండి 8 కిలోలు కటింగ్ చేసి తూకం వేస్తున్నారు.చొప్పదండినియోజకవర్గంలోకొనుగోలు కేంద్రాల్లో, రైతులు పడిగాపులు కాస్తున్నా, తూకాలు సక్రమంగా జరగడం లేదని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఎలాంటి కొర్రీలు లేకుండా, మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

- **ప్రజలకు అందుబాటులో ఉంటా : సీఐ రంజిత్‌రావు**

**సుల్తానాబాద్, మే 8: (ప్రజా జ్యోతి)**

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని సుల్తానాబాద్ నూతన సీఐ పొన్నమనేని రంజిత్‌రావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ సుబ్బారెడ్డి హైదరాబాద్ మల్టీ జోన్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో, వరంగల్ జిల్లా శాయంపేట నుంచి రంజిత్‌రావును సుల్తానాబాద్‌కు నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సేవలందిస్తామని చెప్పారు. పైరవీలకు తావులేకుండా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, పొత్కపల్లి, ఎలిగేడు, జూలపల్లి ఎస్సైలు పి.చంద్రకుమార్, డి.రమేష్, ఎస్.వెంకటేష్, సీహెచ్ సనత్‌కుమార్, ఎల్.మధుకర్, త్రీటౌన్ ఎస్సై అశోక్‌రెడ్డి, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- **కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య...**

**కోనరావుపేట,మే.08(ప్రజా జ్యోతి)**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం నాడు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,చీర సారే పంపగా వాటిని లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ . ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు కనక సిద్ధిరాములు బుర్ర రమేష్ ,మరియు కచ్చకాయల మహేష్, నీరటి సంజీవ్ ,సురేష్ , కాదాసు నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి మార్కెట్లో రికార్డు స్థాయిలో 30 వేల క్వింటాళ్ల మక్కలు కొనుగోలు

- **మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్**

**చొప్పదండి ,మే 8 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి జువ్వాడి చొక్కా రావు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు రైతులు అడగగానే మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభమై ,కొద్ది రోజులలోనే మార్కెట్ యార్డ్ లో రాష్టం లోనే అత్యధికంగా దాదాపు 30,000 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు రికార్డు సృష్టించినందుకు మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ రైతుల తరపున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ యార్డ్ లో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడు మక్కల కొనుగోలు జరగలేదని అన్నారు. మేడిపల్లి సత్యం వచ్చాకనే మొక్కజొన్న రైతుల బాధలను అర్థం చేసుకొని రాష్ట్రం లో వచ్చిన మూడు కొనుగోలు కేంద్రాలలో మనకు ఒకటి తీసుకు వచ్చి రైతు బందవుడు అని నిరూపించారని పేర్కొన్నారు. నియోజక వర్గం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ వుండకుండా మార్కెట్ యార్డ్ లలోనే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ప్రతి రైతు సమస్యలను దగ్గరుండి తెలుసుకుంటూ రైతుల పక్షపాతి గా మారారని అన్నారు. ఎమ్మెల్యే సత్యం వల్ల నియోజక వర్గం లో రైతులు అందరూ సంతోషంగా వున్నారని ఆయన చెప్పారు.



# యంగ్ స్టార్‌పై 20 పరుగుల తేడాతో రాహిల్ కింగ్ ఎక్స్ఐ జట్టు ఘన విజయం

- **యంగ్ స్టార్‌పై 20 పరుగుల తేడాతో రాహిల్ కింగ్ ఎక్స్ఐ జట్టు ఘన విజయం**
- **విజేత జట్టుకు రూ.లక్ష నగదు బహుమతి**

**సుల్తానాబాద్, మే 8: (ప్రజా జ్యోతి)**



కీ.శే. అల్లాడి అరవింద్‌రావు స్మారకార్థం గర్రెపల్లి పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి సందీప్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది. గురువారం సాయంత్రం జరిగిన ఫైనల్ పోరులో రాహిల్ కింగ్ ఎక్స్ఐ జట్టు అద్భుత ఆటతీరుతో యంగ్ స్టార్ క్రికెట్ క్లబ్ పెద్దపల్లిని 20 పరుగుల తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాహిల్ కింగ్ ఎక్స్ఐ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో దూకుడుగా ఆడి 133 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యంగ్ స్టార్ జట్టు పోరాడినా నిర్ణీత ఓవర్లలో 113 పరుగులకే పరిమితమైంది. దీంతో రాహిల్ కింగ్ ఎక్స్ఐ జట్టు ఘన విజయం సాధించి రూ.లక్ష నగదు బహుమతిని సొంతం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన జూపల్లి సందీప్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, సూర శ్యామ్ అల్లాడి వెంగళరావు, గుణపతి, సర్పంచులు భూమేష్, ఉజ్జ సంపత్, గుడుగుల సతీష్, కర్రీ కుమార్, ఉత్తమ కుమారి, రాజమల్లు,, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రమౌళి, శీలం శంకర్‌కుమార్, కిషోర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు

**వేములవాడ,మే,8:ప్రజాజ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా హుస్నాబాద్‌లో ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వాకులాభరణం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొని మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**వీణవంక, మే 8(ప్రజాజ్యోతి )**

వీణవంక మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ప్రజాసేవలో అడుగుపెట్టిన పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్‌గా ప్రారంభించి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి విద్యార్థి లోకానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక పదవులు చేపట్టి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఎంపీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత పొన్నం ప్రభాకర్‌కే దక్కుతుందని కొనియాడారు. ముఖ్యంగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను ఆదర్శ స్టేషన్‌గా అభివృద్ధి చేయడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపిస్తూ, తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా



ఉద్యమించిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వీణవంక మండల ప్రజల తరపున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు మేకల ఎల్లారెడ్డి, పానుగంటి మధుకర్, పంజాల సతీష్, చిన్నాల ఐలయ్య, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నాయకులు ఉపేందర్ రెడ్డి, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, పల్లెర్ల కిరణ్, మల్లారెడ్డి, గాజుల శ్రీనివాస్, రాచపల్లి సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**జమ్మికుంట మే 8(ప్రజాజ్యోతి):**




జమ్మికుంటలో బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలను దేశిని కోటి సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకర రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా దేశిని కోటి, సుంకరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీగా ఉన్నప్పటి నుంచే పొన్నం ప్రభాకర్ తెలంగాణ సాధన కోసం విశేషంగా పోరాడారని తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పెప్పర్ స్ప్రే దాడులు జరిగినా వెనుకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో అసెంబ్లీలో తీర్మానం చేయించారని పేర్కొన్నారు. ఢిల్లీలో సైతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ధర్నాలు నిర్వహించి, బీసీ విద్యార్థులకు విద్యా అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అలాగే ఎంపీగా ఉన్న సమయంలో జమ్మికుంటకు ఆదర్శ రైల్వే స్టేషన్, ఎస్టీవో కార్యాలయం తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ములుగురి సదయ్య, సతీష్ రెడ్డి, సాయిని రవి, పూదరి రేణుక, శివ భాగ్యలక్ష్మి, ఎండి సలీం, పంజాల అజయ్, దిడ్డి రాము, చందా రాజు, మాచర్ల రాజు, ఒగ్గు రమేష్, ఇంగిత అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య, బొంగుని వీరన్న, రవికంటి రాజు, పిట్టల రమేష్, రామ్ రెడ్డి, దుబ్బ మల్లన్న, ముద్దమల రవి, చిన్నింటి నాగేందర్, రాకేష్, ప్రసాద్ రాజు, ఖలీల్, సునీల్, శివకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 'లేబర్ కార్డు'ను తప్పనిసరిగాకలిగిఉండాలి జిల్లా లేబర్ ఆఫీసర్ నజీర్

**వేములవాడ,మే,8:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, కార్మికులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ ఆఫీసర్ నజీర్ పాల్గొని, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వ గుర్తింపు కార్డు అయిన 'లేబర్ కార్డు'ను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అందే బీమా, ఆర్థిక సహాయం వంటి ప్రభుత్వ ఫలాలను పొందేందుకు ఈ కార్డు ఎంతో కీలకమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ.కార్మికుల హక్కుల రక్షణకు సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రం, అంజి తోటి కార్మికులు పాల్గొని, తమ ఐక్యతను చాటారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన జన్మదిన శుభాకాంక్షలు

**జమ్మికుంట మే 8 (ప్రజాజ్యోతి):**

బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను హుస్నాబాద్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దేశిని కోటి మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని, బీసీ సంక్షేమం మరియు రవాణా రంగ అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుగురి సదయ్య, కౌన్సిలర్ కుతాడి తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ సూర్య, కాంగ్రెస్ నాయకులు పాత ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాంపల్లిగ్రామసర్పంచ్,పాలకవర్గం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

**వేములవాడ,మే8:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం,వెంకటంపల్లి గ్రామంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజలు మరియు రైతుల సౌకర్యార్థం....సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సర్పంచ్ ఆవునూరి లక్ష్మి చిన్న నరసయ్య మాట్లాడుతూ.. వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు తమ వంతు బాధ్యతగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, వార్డు సభ్యులు బండ బాబు, ఆవునూరి లక్ష్మి, పసునూరి స్వరూప, మారా అనిల్, నారెడ్డి దయాసాగర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవునూరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ చలివేంద్రం సేవలను వినియోగించుకున్నారు. ఎండలు ముదురుతున్న వేళ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పత్తిపాకలో హిందూ సమ్మేళనం కమిటీ ఎన్నిక

**ధర్మారం,మే8(ప్రజాజ్యోతి న్యూస్):**



మండలంలోని పత్తిపాక గ్రామంలో ఈనెల 17న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం కోసం కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉప మండల కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా మందపల్లి గంగరాజు,కోశాధికారిగా సంపేట మహేందర్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా సందనవేణి కుమారస్వామి,లంక వేణుకుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు.కమిటీ ఎన్నికలకు సహకరించిన హిందూ బంధువులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బుద్ధార్తి బుచ్చయ్య పటేల్..

- **ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి స్వంత నిధులు వెచ్చింపు**
- **బుధవారపేటలో మానవత్వం చాటిన కాంగ్రెస్ నేత**

**రామగిరి, మే 08 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలంలోని బుధవారపేట గ్రామానికి చెందిన పెండ్రు వసంత అనే నిరుపేద కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ అండగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారంతో ఇల్లు మంజూరైనప్పటికీ, నిర్మాణానికి అవసరమైన పూర్తి ఆర్థిక వనరులు లేక కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలుసుకున్న బుచ్చయ్య పటేల్ స్వయంగా ముందుకు వచ్చి ఇంటి నిర్మాణ బాధ్యతలను తీసుకున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షల సాయం అందజేస్తుండగా, అదనంగా అవసరమైన ఖర్చును స్వంత నిధులతో భరించి పూర్తి స్థాయిలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. సోమవారం నిర్మాణం పూర్తైన ఇంటిని లబ్ధిదాయూరాలు వసంతకు అప్పగించారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటిన బుచ్చయ్య పటేల్‌ను ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉపసర్పంచ్ బుద్ధర్తి విజయ, బావు కత్తరలేశ, జిల్లాల గట్టయ్యతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశు పోషణ పై ప్రత్యేక దృష్టి సారించాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెగడపెల్లి మే 8ప్రజాజ్యోతి**

పెగడపెల్లి మండల్ మద్దులపల్లె గ్రామంలో పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా అజరైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతాం జిల్లాలో అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పశు పోషణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని పశు పోషణ చేస్తున్న రైతులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శుక్రవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెగడపల్లి మండలంలో సుమారుగా 27 వేల గొర్రెలు మేకలు 6వేలకు పైగా ఆవులు గేదెలు ఉన్నాయని మంత్రి తెలిపారు జిల్లాలో పెద్ద ఎత్తున పశుపోషణ చేస్తున్న పెగ



డపల్లి మండలం పశు పోషకుల కొరకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు పెగడపల్లి మండలంలో పశువుల కొరకు వెటర్నరీ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు పశువులకు కావలసిన మందులను అందుబాటులో ఉంచుతామని మంత్రి తెలిపారు పశువులకు సంబంధించిన ఇన్సూరెన్స్ విషయంలో ఉన్న సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రైతులు పశుసంపద పెంపు పై దృష్టి సారించాలని ఇందుకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు



## ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజలో పాల్గొన్న మద్దుల గోపాల్ రెడ్డి,

**ఎండపల్లి, మే 8 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన మండలంలోని గొడిసెలపేట గ్రామంలో లబ్ధిదారులు ఓరగంటి సతీష్ దంపతులతో కలిసి నూతన ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, అనంతరం లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ, సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సాయం పొందాలని, కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దులగోపాల్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్, స్థానిక సర్పంచ్,,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు గ్రామస్తులు,పాల్గొన్నారు

## తుంగూర్‌లో ఘనంగా 'పశువైద్య ఆరోగ్య పశు సంతానోత్పత్తి మెగా శిబిరం'

**బీర్ పూర్, మే8, ప్రజా జ్యోతి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పశువైద్య ఆరోగ్య మరియు పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం' విజయవంతమైంది. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మరియు తుంగూరు గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యంపై రైతులు శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో మొత్తం 102 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, చికిత్సలను అందించారు. బీర్ పూర్ మండల వెటర్నరీ డాక్టర్ జనుగామ సునీల్ నేతృత్వంలో పశువులకు కృత్రిమ గర్భధారణ, సంతానోత్పత్తి చికిత్సలు మరియు గర్భధారణ పరీక్షలు చేశారు. ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు, సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రంగసాగర్ సర్పంచ్ బోడ సాగర్, తుంగూరు ఉప సర్పంచ్ లింగన్న, లైవ్ స్టాక్ అసిస్టెంట్ గణేష్, సహాయక సిబ్బంది సతీష్, అరుణ్, సాయి, ప్రవీణ్ మరియు రైతులు, పశు పోషకులు పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసినందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# అకాల వర్షం.. అన్నదాతకు తీరని నష్టం



- **బీర్ పూర్ మండలంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం!**

**బీర్ పూర్, మే8, ప్రజా జ్యోతి:**

ఆకాశం కన్నెర్ర చేయడంతో అకాల వర్షం అన్నదాతల ఆశలను నీరుగార్చింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట, చేతికొచ్చే సమయంలో వర్షం పాలు కావడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**ముద్దైన ధాన్యం – మొర ఆలకించని అధికారులు:**
బీర్ పూర్ మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో గత 20 రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. గన్నీ బ్యాగుల కొరత, లేబర్ ఇబ్బందులు, ఆన్‌లైన్ ప్రక్రియలో జాప్యం వంటి కారణాలతో అధికారులు సేకరణను నత్తనడకన సాగిస్తున్నారు. ఈ జాప్యం వల్లే కల్లాల్లో ఆరబోసిన వడ్లు, మక్కలు తాజా వర్షానికి తడిసి ముద్దయ్యాయి.

**అమ్మకమే అగ్నిపరీక్ష:**
పంట పండించడం ఒక ఎత్తు అయితే, దానిని అమ్ముకోవడం రైతుకు మరో ఎత్తుగా మారింది. ప్రభుత్వాలు మారినా రైతు బతుకు చిత్రం మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పగలు కల్లాల్లోనే కాపలా ఉంటూ, వర్షం నుండి పంటను కాపాడుకోలేక రైతులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

**రైతుల డిమాండ్లు:**
తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం నిబంధనలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలి.తేమ, తరుగు పేరుతో రైస్ మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలి.ధాన్యం తరలింపుకు వెంటనే లారీలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలి. మట్టిని నమ్ముకున్న తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోకపోతే భారీ ఎత్తున ఆందోళన చేస్తామని బీర్ పూర్ మండల రైతులు హెచ్చరిస్తున్నారు.





# రైతులు అధైర్యపడొద్దు..

- **చివరి గింజ వరకు కొంటాం: మంత్రి అడ్లూరి**

**జగిత్యాల ప్రతినిధి,మే8 (ప్రజాజ్యోతి):**

రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం తగదని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. శుక్రవారం జగిత్యాల మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన వరి, మొక్కజొన్నలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే గత ఏడాది కంటే అధికంగా మొక్కజొన్న సేకరించామని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. గతంలో వరి వేస్తే ఉరే అన్న కేసీఆర్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రతిపక్షాలు స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నాయని విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే, ఆదాయ వనరులను పెంచే ఫ్యూచర్ సిటీ వంటి దూరదృష్టి గల ప్రాజెక్టులు అవసరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆన్లైన్ యాప్ వల్లే కొనుగోళ్లలో జాప్యం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పాత పద్ధతిలోనే కొనుగోళ్లు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

**కొడిమ్యాల, మే 08,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. టూ వీలర్స్, త్రీ వీలర్స్, మిల్క్ యానిమల్స్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాజరయ్యారు. టూ వీలర్స్‌కు 47 దరఖాస్తుల్లో 32 మంది, త్రీ వీలర్స్‌కు 40 దరఖాస్తుల్లో 22 మంది, మిల్క్ యానిమల్స్‌కు 24 దరఖాస్తుల్లో 20 మంది హాజరయ్యారు. మొత్తం 74 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు.



## ఇంటర్ అడ్మిషన్ల కోసం 'వాక్ ఫర్ అడ్మిషన్'

**కొడిమ్యాల, మే 08,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల పెంపు కోసం శుక్రవారం "వాక్ ఫర్ అడ్మిషన్" కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.గోపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, గ్రామ పెద్దలు కలిసి బస్టాండ్ నుంచి అంగడి బజారు వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పదవ తరగతి ఉత్తీర్ణులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవన్ రెడ్డి, అధ్యాపకులు వేణు, నాంపల్లి, జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నర్సయ్య, సుమన్, భాస్కర్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కడుపు నొప్పి భరించలేక గడ్డిమందు తాగివ్యక్తి హత్మహత్య

**గొల్లపెల్లి మే 8 ప్రజాజ్యోతి**



గొల్లపల్లి గ్రామానికి చెందిన ముస్కు రామకృష్ణారెడ్డి తండ్రి రామిరెడ్డి వయస్సు 50 సంవత్సరాలు కులం గుడెటి కాపు అనునతడు గత కొంతకాలంగా కడుపులో అల్సర్ మరియు కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కానందున జీవితంపై విరక్తి చెంది బుధవారం రోజున తేదీ 6.5.2026 ఇంట్లో గడ్డి మందు తాగగా వెంటనే అతన్ని జగిత్యాల ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా తర్వాత మెరుగైన చికిత్స గురించి యశోద ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించినాడు అతని యొక్క భార్య అయిన ముస్కు దేవేంద్ర యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు

# శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి,

- **అఖిల భారత యాదవ మహాసభ యువత రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్ ,**

**ఎండపల్లి, మే 8 ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, యువ క్రీడాకారులకు ప్రభుత్వం అందజేసిన మూడు క్రికెట్ కిట్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ యువత రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట అంబేద్కర్ విగ్రహ ఆవరణలో శుక్రవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు క్రికెట్ కిట్ లు అందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాజు యాదవ్ తో పాటు గ్రామ క్రికెట్ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంచినీళ్ల కుమారస్వామి, దూట సత్యం, బందరకంటి పవన్, దర్శనాల రవీందర్, నాయకులు జాడి రాజేశం, తనుగుల సత్యనారాయణ గౌడ్, ఆరెల్లి మహేష్, దుంపెటి చంద్రయ్య, కేదం చంద్రయ్య, అల్లంల రాయమల్లు, మోతే సత్యం, ఆరెల్లి సత్యం, అల్లంల రాజయ్య, ఆరెల్లి అనిల్, శ్రీహరి, గ్రామంలోని క్రీడాకారులు,యువకులు ,క్రికెట్ అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో మీడియా సమావేశం...

- **అకాల వర్షా నికి తడిసిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం :మార్కెట్ చైర్మెన్**

**గొల్లపెల్లి మే 8ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు చేయడం జరుగుతుంది ఇప్పటి వరకు గొల్లపల్లి మార్కెట్ యార్డులో వడ్లు కొనుగోలుకు 3 కాంటాలు నడుస్తున్నాయి 1 కాంటా మక్కలు తూకం వేయడానికి ఉన్నవి ప్రతి రోజు మూడు లారీలు మార్కెట్ యార్డు నుండి రైస్ మిల్లు కి వెళ్ళడం జరుగుతుంది ఒక్క గొల్లపల్లి మార్కెట్ నుండి ఎప్పటి వరకు 26 లారీలు రైస్ మిల్లు కి పంపడం జరిగింది అన్నారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని అన్నారు గౌరవ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎప్పటికప్పుడు వడ్ల కొనుగోలు కు సంబంధించి అధికారులతో మాట్లాడుతూ రైతులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుంది అన్నారు గత (బిఆర్ఎస్) పార్టీ అధికారంలో ఉన్నపుడు క్వింటలకు 10 కిలోల వరకు వడ్లు దోచుకోవడం జరిగింది అంతే కాకుండా రైతులని రైస్ మిల్లు కాడికి వెళ్లి రైతులే మిల్లర్లతోని మాట్లాడుకొనే పరిస్తితి ఉండే ఇప్పుడు రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చేస్తాం అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఈ సారి వడ్లు కొనుగోలు చేయడానికి కొత్తగా అప్ మరియు వడ్ల బస్తాలు తరలించే లారీలకి జి పి ఆర్ ఎస్ పెట్టడం వలన దాని ద్వారా కొనుగోలు కేంద్రాలు 10 రోజులు ఆలస్యం కావడం జరిగింది గత రెండు పంటలకి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయక అట్టి వడ్ల బస్తాలు రైస్ మిల్లులోనే ఉండడం వలన కొంత ఇబ్బంది జరిగింది అట్టి విషయమై మంత్రి గారు అధికారులతో మరియు రైస్ మిల్లు యజమాన్యంతో మాట్లాడటం జరిగింది రైతు ఎవరుకూడా అధైర్య పడవద్దు అన్నారు ఒకటి రెండు రోజులు ఆలస్యం అయిన రైతుల యొక్క ప్రతి గింజని రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుంది రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్ జెల్ల అఖిల అనిల్ కుమార్ బెక్కం గంగారాం కొక్కుల జలంధర్ ఆకుల సుమన్ గౌడ్ బుర్ర సుధారాణి భూమయ్య మ్యాక స్వామి మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ శనిగారపు మల్లేశం మాజీ ఎంపిటీసీ లంబ లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు కచ్చు మల్లయ్య చెవులమద్ది గంగాధర్ గంగరాజం లాగ్వతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- **-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**మేడిపల్లి మే 8 ప్రజా జ్యోతి**

మేడిపెల్లి మండలం పోరుమల్ల గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రంను శుక్రవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గన్ని సంచులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని



ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతోకూడుకున్న వర్షాలు కురిస్తేరైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో మండల తహసిల్దార్ మునిందర్, ఆర్ ఐ ప్రవీణ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదు

**కొడిమ్యాల, మే 08,(ప్రజాజ్యోతి):**


ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి సరికాదని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి చేయడం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనన్నారు. రాజకీయాల్లో విమర్శలకు ప్రతి విమర్శ చేయాలని, దాడులు చేయడం తగదని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో అల్లకల్లోలం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు,మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్,నాయకులు పోలు రాజేందర్, కొత్తూరి స్వామి,సురుగు శ్రీనివాస్,గడ్డం చంద్రమోహన్ రెడ్డి,అంకం రాజేశం,మల్యాల మహిపాల్,చంద్రమోహన్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాములపల్లిలో పశు వైద్య శిబిరం


**కొడిమ్యాల, మే 08,(ప్రజాజ్యోతి):**

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం పశువైద్య ఆరోగ్య, పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొరండ్ల స్వప్ననరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరంలో మొత్తం 71 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. కృత్రిమ గర్భధారణ, గర్భధారణ పరీక్షలు, పశుగ్రాసాల సాగు, ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయగా,ఆధునిక పద్ధతులు పాటిస్తున్న పశుపోషకులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేశ్, సిబ్బంది మహమ్మద్ అజీజ్, రాజేశం, రవి, రాజు, రాజశేఖర్ రెడ్డి, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.



## వరద కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మల్యాల, మే 8, ప్రజా జ్యోతి :**



నూక పెల్లి గ్రామ సమీపంలోనీ వరద కాలువలో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు ప్రమాదవశాత్తు కాలువలో జారిపడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయంపై విచారణ జరుపుతున్నట్లు మృతుడికి సంబంధించిన వివరాలు తెలియకపోవడంతో వివరాలు తెలిసినవారు మల్యాల పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# మేడిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**మేడిపల్లి, మే 8 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని బీజేపీ, కాంగ్రెస్ దాడులకు పాల్పడుతోందని బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ మేడిపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆదేశాల మేరకు ఈ ధర్నా చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తూ బీజేపీ కాంగ్రెస్ దాడులు ఆపాలి బీజేపీ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ నినాదాలతో మండల కేంద్రాన్ని హోరెత్తించారు. కరీంనగర్‌లోని మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా మారతాయని పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేడిపల్లి మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, ఆర్మూర్ హరీష్, మోతే చారి బాబు, తోపారపు నవీన్, కేతవేణి మనోజ్, సురుకంటి రవీందర్ రెడ్డి, గోపి, నీలం నవీన్, శివ బాబ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా శాంతి సమావేశం

- **పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసుల సూచనలు**
- **చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తాం.**
- **గుర్తించిన ప్రదేశాల్లోనే కుర్బాన్ చేయాలి.**
- **సోషల్ మీడియాలో అపోహలు వ్యాప్తి చేయొద్దు.**
- **జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి**

**రాయికల్,మే 08 (ప్రజా జ్యోతి)**




రాయికల్ పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతి సమావేశం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. కుర్బాన్ కార్యక్రమాలు గుర్తించిన ప్రదేశాల్లోనే నిర్వహించాలని, ఎవరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని స్పష్టం చేశారు.ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఎవ్వరూ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని కోరారు. అలాగే పనికిరాని, అపోహలు కలిగించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. బెల్లాల్, బోర్నపల్లి ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీఐ సుధాకర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు బక్రీద్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ అందించే కవర్లను సక్రమంగా వినియోగించాలని ముస్లింలకు సూచించారు. వ్యర్థాలను సక్రమంగా డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకుని పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ప్రజలు వ్యక్తిగత కక్షలు మానుకుని ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఏఈ నవీన్ విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఐ సుధీర్ రావు గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా అందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మపురి,పుర్రె శ్రీధర్, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా విఐపి దర్శనాలు రద్దు

**మల్యాల,మే 8,ప్రజా జ్యోతి :**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో విఐపి దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మే 10 నుండి 12వ తేదీ వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విఐపి దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ అంజనారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని ఆయన తెలియజేశారు. పెద్ద హనుమాన్ జయంతి తర్వాత యధావిధిగా విఐపి దర్శనాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



## మూటపల్లి గ్రామంలో అభివృద్ధి శంకుస్థాపనలు

- **ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**

**రాయికల్, మే 08 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, అంగన్వాడీ భవనానికి రూ.12 లక్షలతో పనులను ప్రారంభించారు. అనంతరం రంగు ధనుశ్రీ వంశీ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటిని ప్రారంభించి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన ప్రీప్రైమరీ విద్య అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని తెలిపారు. గతంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం 1003 కుటుంబాలకు సన్న బియ్యం, 700కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.రైతుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. జగిత్యాల వ్యవసాయ మార్కెట్‌లో మక్కజొన్న కొనుగోళ్లు గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు వివరించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని స్పష్టం చేశారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని, గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల అభివృద్ధికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, ప్రమాద మరణాలకు రూ.10 లక్షలు, సహజ మరణాలకు రూ.2 లక్షల బీమా అందిస్తామని తెలిపారు. జిల్లాకేంద్రంలో రూ.5 కోట్లతో ఇందిరా మహిళ శక్తి భవనం నిర్మాణం జరుగుతోందని, త్వరలో ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకం అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, సర్పంచ్ సంగెం కీర్తన రమేష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

